కేటీఆర్‌ను కలిసిన మండల మహిళా నాయకులు

క్యామ మల్లేశ్ గెలుపే లక్ష్యం

బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరైన నాయకులు

యాచారం, ఏప్రిల్12: ఇబ్రహీంపట్నంలో శుక్రవారం నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి మండలం నుంచి ఆ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, జడ్పీటీసీ జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు స్వరూప, శశికళ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

బసవేశ్వర బోధనలు స్ఫూర్తిదాయకం

మంచాల, ఏప్రిల్ 12: కుల రహిత సమాజం కోసం పోరాడిన గొప్పవ్యక్తి బసవేశ్వరుడని, ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని వీర శైవలింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు పటోళ్ల సంగమేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని చెరువు కట్టపై బసవేశ్వర నూతన విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి తనయుడు అభిషేక్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అంతకు ముందు గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బసవేశ్వరుడు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వీరశైవలింగాయత్ కేంద్రకమిటీ సభ్యుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి పాటిల్, జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, జ్ఞానేశ్వర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రావణి, ప్రధాన కార్యదర్శి విద్యులత, అశ్విని, మండల అధ్యక్షుడు శేఖరప్ప, గౌరవ అధ్యక్షుడు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి హరీశ్, పరమేశ్, నాగభూషణ్, రాజు, శేఖర్, పెంటప్ప, శివ, ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీలు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, సింగిల్ విండర్ డైరెక్టర్లు హనుమంత్‌రెడ్డి, వెంకటేశ్, రమేశ్, వేణుగోపాల్‌రావుతో పాటు వివిధ మండలాల వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.



మంచాలలో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వివిధ పార్టీల నాయకులు, లింగాయత్‌లు

విధుల్లో నిర్లక్ష్యం తగదు

కడ్తాల్, ఏప్రిల్ 12: విధుల నిర్వహణలో అధికారులు అలసత్వం ప్రదర్శించొద్దని డీఆర్‌డీవో శ్రీలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వాసుదేవ్‌పూర్, బాలాజీనగర్‌తండా, మక్త మాదారంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులు, నర్సరీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

సదానంద స్వామికి డాక్టరేట్

కందుకూరు. ఏప్రిల్ 12 : మండల పరిధిలోని అన్నోజిగూడ గ్రామానికి చెందిన కాకి సదానంద స్వామి ముదిరాజ్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేష, డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేయడంతో ఆయనకు వైస్ చాన్స్‌లర్ డాక్టర్ అమోస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సదానంద తెలిపారు. కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ చిన్నారావు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

చేతి వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ

సమావేశంలో మాట్లాడుతున్న చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ రమణ

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 12 : అంబేద్కర్, పూలే జనజాతర సదస్సులను జయప్రదం చేయాలని చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ అన్నారు. మనువాదాన్ని ఓడిద్దాం.. రాజ్యాంగాన్ని గెలిపించుకుందాం అనే నినాదంతో శుక్రవారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, సామాజిక న్యాయ సాధన కోసం ఏప్రిల్ 14వరకు సదస్సులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం పనికిరాదని ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రకటించాయని ఎద్దేవా చేశారు. లాభాలు వచ్చే పాడిఆవు లాంటి ప్రభుత్వ రంగ సంస్థను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నదని తెలిపారు. దీంతో ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయటం ద్వారా దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రిజర్వేషన్లకు గండి కొడుతున్నదని తెలిపారు. ఫలితంగా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడి బీసీ అని బీజేపీ దేశమంతటా ప్రచారం చేస్తున్నదన్నారు. కాని, బీసీల కులగణన ఎందుకు చేపట్టలేదో మనం ప్రశ్నించాలని తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగంలో 5,6 షెడ్యూల్ పొందుపర్చబడిన హక్కులను చట్టాలను రద్దు చేయడమే కాకుండా, అటవీ సంపదను అంబానీ, ఆదానీలకు తాకట్టుపెట్టి గిరిజనులను ఫారెస్టు భూముల నుంచి వెళ్లగొడుతుందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతి సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నంలోని కేవీ కన్వెన్షన్‌హాల్‌లో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది కదిరె కృష్ణ, కేవీపీఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు హాజరవుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రంగారెడ్డిజిల్లా కన్వీనర్ నర్సింహ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య, గౌరవాధ్యక్షుడు యాదయ్య, జిల్లా కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

పటేల్‌చెర్వు తండాలో నల్లా నీటిని పరిశీలిస్తున్న మిషన్ భగీరథ అధికారులు

తాగునీటి సమస్య పరిష్కారం

మంచాల, ఏప్రిల్ 12 : మంచాల మండలం పటేల్‌చెర్వు తండాలో తాగునీటి సమస్యతో ప్రజలు కొన్ని రోజులుగా సతమతమవుతున్నారు. ఈ కథనం నమస్తే తెలంగాణలో ఈనెల 10న ప్రచురించడంతో శుక్రవారం మిషన్ భగీరథ డీఈఈ బి.రాజు, ఏఈ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌లు పటేల్‌చెర్వు తండాలో పర్యటించారు. తండాలో ఇంటింటికీ నల్లా ద్వారా మిషన్ భగీరథ తాగునీరు వస్తుందా పరిశీలించారు. తండాలో కొందరు మిషన్ భగీరథ నల్లాలోని చర్రాలను తొలగించడంతో కొందరికి నీళ్లు ఎక్కువగా మరికొందరికీ తక్కువగా వస్తున్నాయని గుర్తించి ఆ సమస్యను వారు పరిష్కరించినట్లు చెప్పారు. వేసవి కాలంలో తండాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎక్కడ నీటి సమస్య తలెత్తినా వెంటనే మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య

మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 12 : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనకు కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం ఇబ్రహీంపట్నంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సుగంధ, కిషన్ చౌహాన్, అజ్మత్‌ఖాన్, కిరణ్, జహీర్, ఆజాద్, నర్సింహ, ధన్‌రాజ్, రవి, శుభాశ్, నాగేశ్, జంగయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 12 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీవీ రాజు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీసుశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దండుమైలారం, రాయపోల్, నెర్రపల్లి గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, ఎస్సైలు మైబెల్లి, నాగరాజు, కృష్ణారెడ్డి, ఏఎస్సై రత్నయ్య, జలందర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

యాచారంలో అంబులెన్స్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

108 అంబులెన్స్ సేవలు భేష్

యాచారం, ఏప్రిల్ 12: 108 అంబులెన్స్ సేవలు మండలంలో భేషుగ్గా ఉన్నాయని 108అంబులెన్స్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలో అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాలు, ప్రథమ చికిత్సకు సంబంధించిన మెడికల్ కిట్లు, ఇంజక్షన్లు, మందులు, రికార్డులను పరిశీలించారు. మండలంలో అంబులెన్స్ సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఎంటీ భరత్, ఫైలట్ నవీన్ ఉన్నారు.

చేవెళ్ల సభను విజయవంతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

ఆర్కేపురం, ఏప్రిల్ 12 : చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. శనివారం చేవెళ్లలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం గ్రీన్‌హిల్స్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమేనని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలో పనిచేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, శ్రీమన్నారాయణ, రమేశ్ కుర్మ, దుబ్బాక శేఖర్, ఫరీద్ పాషా, శ్రీకాంత్‌గౌడ్, కుమార్, మహేందర్, సోమన్న తదితరులు ఉన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

మంచాల, ఏప్రిల్ 12 : మంచాల మండలం లోయపల్లిలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ అజిత వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కొంగరవిష్ణు వర్ధన్‌రెడ్డి, ఎల్లంకి అనిత, మోతీరామ్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు పరమేశ్, పాండు, బాల్‌రాజ్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు, ఏప్రిల్ 12: ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివకుమార్ కుటుంబ సభ్యులు బతుకుదెరువు కోసం ఆమనగల్లు పట్టణానికి వచ్చి శాంతినగర్‌కాలనీలో నివాసముంటున్నారు. పది రోజుల క్రితం శివకుమార్ మృతి చెందాడు. ఆయన అనుచరుడు నాగిళ్ల జగన్ ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టీ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సాయాన్ని ఆయన అనుచరుల ద్వారా అందించాడు. కార్యక్రమంలో నాగిళ్ల జగన్, ఎండీ ఇస్మాయిల్, సప్పిడి మల్లయ్య ఉన్నారు.

మహిళ అదృశ్యం

జంగమ్మ (ఫైల్)

కడ్తాల్, ఏప్రిల్ 12: ఇంటిపక్కన వారితో గొడవ జరుగడంతో అవమానం భరించలేక ఓ మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలో జరిగింది. కడ్తాల్ సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం అన్మాస్‌పల్లి గ్రామానికి చెందిన మాదాపూర్ జంగమ్మ (36)తో ఇంటి పక్కన వారు గొడవ పెట్టుకోవడంతో ఎవరికి చెప్పకుండా ఈ నెల 11వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు జంగమ్మ ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధు మిత్రుల ఇండ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం జంగమ్మ కుమారుడు మాదాపూర్ నాగరాజు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

కష్టపడి పనిచేస్తే సముచిత స్థానం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- యువజన విభాగం మండలాధ్యక్షుడిగా కార్తీక్



కార్తీక్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు. ఏప్రిల్ 12 : బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా తాళ్ల కార్తీక్ ఎంపికయ్యారు. శుక్రవారం నియామక పత్రాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో యువకుల పాత్ర కీలకమని తెలిపారు. పార్టీలో పని చేసే వారిని గుర్తించి న్యాయం చేస్తామని చెప్పారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేయాలని కోరారు. అదే విధంగా శనివారం చేవెళ్లలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించడానికి సీఎం కేసీఆర్ వస్తున్నారని నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పార్టీ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు. ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి ఆనేగౌని అంజయ్యగౌడ్ కాకి దశరథ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఉపాధ్యక్షుడు సామ మహేందర్‌రెడ్డి, దామోదర్‌గౌడ్ గుయ్యని సామయ్య, యూత్ నాయకులు బొక్క దీక్షిత్ రెడ్డి, రామకృష్ణ, రామాంజనేయులు, డైరెక్టర్ పొట్టి ఆనంద్, సామ ప్రకాశ్‌రెడ్డి, దేవీలాల్ నాయక్, పాండు బర్కం వెంకటేశ్, రవీందర్, ప్రశాంత్‌చారి, మోహన్‌రెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, శ్రీనివాస్, జంగయ్య, గోపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేందర్‌గౌడ్, కాకి రాములు, గోవర్ధన్, జగన్మోహన్‌రెడ్డి, ఉదయ్, ఉమాకాంత్‌రెడ్డి, పాండు, అంజయ్య, నర్సింహ, యాదయ్య, శేఖర్ గుప్తా, సురేశ్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి

బడంగ్‌పేట, ఏప్రిల్12: మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీగా, మహిళా విభాగంలో క్రియాశీలకంగా పనిచేయడం వలన విజయ లక్ష్మికి పదవి అప్పగించామని, పార్టీ పై నిబద్ధతతో పని చేస్తారని ఆమెకు పేరుందన్నారు. నియోజక వర్గంలో మహిళా విభాగాన్ని పటిష్టం చేయడానికి ఆమెకు పదవి ఇచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందన్నారు. అందరూ కష్ట పడి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా మహిళా విభాగాన్ని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.



విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

షాద్‌నగర్‌లో చిరుజల్లులు

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 12 : భానుడి ప్రతాపానికి అల్లాడిన ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. షాద్‌నగర్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడడంతో ఉక్కపోత నుంచి ప్రజలు కొంత ఉపశమనం పొందారు.

శోభాయాత్రకు రెండువేల మందితో బందోబస్తు

సుల్తాన్‌బజార్ హనుమాన్ వ్యాయామ శాల సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సుల్తాన్‌బజార్,ఏప్రిల్ 12 : శ్రీరామ నవమి శోభాయాత్రను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహి ంచుకోవాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శోభాయాత్ర ప్రారంభమయ్యే సీతారాం బాగ్ ద్రౌపది గార్డెన్ నుంచి సుల్తాన్‌బజార్ హనుమాన్ వ్యాయామ శాల వరకు యాత్ర మార్గాన్ని పరిశీలించారు. అనంతరం హనుమాన్ వ్యాయామ శాల సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. శోభాయాత్ర అనుకున్న సమయంలో ప్రారంభించి త్వరగా ముగించడానికి నిర్వాహకులు సహకరించాల న్నారు. శోభాయాత్రలో సుమారు 2 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సత్యనారాయణ, డీసీపీలు రావుల గిరిధర్, అక్షాంశ్ యాదవ్, రష్మీ పెరుమల, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, ఇన్‌స్పెక్టర్‌లు శ్రీనివాసాచారి, లింగేశ్వర్‌రావు పాల్గొన్నారు.